నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
సోమవారం | ఫిబ్రవరి 05, 2024 | www.navatelangana.com

ప్రశాంతంగా ముగిసిన గురుకుల సిఓఎస్ సెట్ ప్రవేశ పరీక్షలు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో సాంఘిక సంక్షేమ విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నడుస్తున్న ప్రతిభ కళాశాలలో 2024-2025 సంవత్సరానికి ప్రతిభ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి గానూ ప్రవేశ పరీక్ష సి.ఓ.ఎస్.సెట్ 2024ను పరీక్షలు ప్రశాంతగా ముగిసిందని పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మీనాక్షి తెలిపారు. ఈ పరీక్షకు మొత్తం 248కి గానూ 232 మంది హాజరుకాగా 16మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు.

ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని 25వ నంబరు గదిలో నిర్వహిస్తాం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

ఈ నెల 5న సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని 25 నంబరు గదిలో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు మార్పును గమనించి ప్రధాన సమావేశ మందిరానికి బదులుగా 25 నెంబరు గదిలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి తమ వినతులను అందజేయవలసినదిగా ఆయన సూచించారు. తిరిగి 12వ తేదీ సోమవారం నుంచి యదావిధిగా ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో ఫిబ్రవరి 24, 25 తేదీలలో రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్‌ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విఘ్నేష్ కోరారు. ఆదివారం తెలంగాణ యూనివర్సిటీలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ముందు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్ హాజరై మాట్లాడారు. యూనివర్సిటీలో నిర్వహించేఎస్ ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్‌ను యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ బిల్డింగ్ సెమినార్ హాల్లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కన్వెన్షన్‌లో రాష్ట్ర యూనివర్సిటీల అభివృద్ధిపై ప్రధాన చర్చ ఉండబోతుందని పేర్కొన్నారు. ఈ కన్వెన్షన్‌లో రాష్ట్ర యూనివర్సిటీల అభివద్ధిపై ప్రధాన చర్చ ఉండబోతుందని వివరించారు. అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని పలు అంశాలు చర్చించనున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి అధిక బడ్జెట్లను కేటాయించాలని, సకాలంలో యూనివర్సిటీ లలో ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి యూనివర్సిటీలో మౌలిక సదుపాయాల కల్పనను అందించేటట్టుగా ప్రభుత్వాలు ప్రయత్నం చేయాలని, యూనివర్సిటీలో చదువుకున్న ప్రతి విద్యార్థికి ప్లేస్మెంట్స్ అందించాలనే అంశాల పైన, తెలంగాణలోని అన్ని యూనివర్సిటీలకు న్యాక్ అక్రిడియేషన్ కోసం పోరాటాలు, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడం కోసం ఈ యూనివర్సిటీల రాష్ట్ర కన్వెన్షన్ జరపడం ముఖ్య ఉద్దేశమన్నారు.



మాట్లాడుతన్న విఘ్నేష్

ఈ యూనివర్సిటీ కన్వెన్షన్ ను జయప్రదం చేయాలని ప్రతి ఒక్క విద్యార్థిని, మేధావులను కోరుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షులు ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంధ్య రెడ్డి, యూనివర్సిటీ ఉపాధ్యక్షులు దినేశ్, పవన్, చరణ్, శివ, చిత్రు, ప్రవీణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

బాలుడి కిడ్నాప్‌కు యత్నించిన మహిళ

- గుర్తించి పోలీసులకు అప్పగించిన ప్రయాణికులు

నవతెలంగాణ కమ్మర్‌పల్లి

ఆర్మూర్ బస్టాండ్ నుండి ఓ బాలుడిని కిడ్నాప్ చేయడానికి యత్నించిన మహిళను పట్టుకొని ప్రయాణికులు కమ్మర్ పల్లి పోలీసులకు అప్పగించిన సంఘటన చోటుచేసుకుంది. మెండోరా మండల కేంద్రానికి చెందిన జిల్లాపల్లి గంగాధర్ ఆదివారం ఉదయం తన భార్య తిరుమల, కొడుకు గగన్ సిద్ధార్థ తేజ్, కూతురుతో కలిసి ఆర్మూర్ మండలం దేగాం లో తమ బంధువుల ఇంటికి వెళ్లారు. గంగాధర్ భీంగల్ మండలం బడా భీంగల్ లో లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తుంటాడు. సాయంత్రం బడా భీంగల్ వెళ్లేందుకు ఆర్మూర్ బస్టాండ్‌లో పిల్లలతో కలిసి బస్సు ఎక్కుతుండగా బాబు కనిపించలేదు. వెంటనే వారు బస్టాండ్ ప్రాంగణమంత వెతికిన బాబు కనిపించకపోవడంతో ఆర్మూర్ పోలీసులు ఆశ్రయించారు. అప్పటికే బోధన్ మండలం సాలూర కు చెందిన సావిత్రి అనే మహిళ గగన్ సిద్ధార్థను తీసుకొని మెట్ పల్లి వైపు వెళ్లే బస్సు ఎక్కింది. బస్సు పెర్కిట్ దాటిన తర్వాత బాబు ఏడవడంతో ప్రయాణికులు ఆరా తీశారు. బాబు తమ బంధువుల పిల్లవాడిని చెప్పింది. బస్సు మోర్తాడ్ దాటిన తర్వాత బాబు మరింతగా ఏడవడం ప్రారంభించి, ఆమె ఎవరో తనకు తెలియదని ప్రయాణికులకు తెలిపాడు. బస్సులో ప్రయాణిస్తున్న మోస్రా మండలం చింతకుంట కు చెందిన సాయి శశిధర్ రెడ్డి, మెట్ పల్లి కి చెందిన సాయికుమార్ బస్సును కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఆపించి బాబుతో పాటు సదరు మహిళను పోలీసులకు అప్పగించారు. అప్పటికే ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో బాబు కనిపించడం లేదని ఫిర్యాదు నమోదు అవ్వడంతో కమ్మర్ పల్లి పోలీసులకు సమాచారం అందించారు. బాబు తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ కు చేరుకొని తమ పిల్లోడేనని గుర్తించడంతో ఎస్ఐ రాజశేఖర్ తల్లిదండ్రులకు అప్పగించారు. పిల్లోడిని కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించిన మహిళ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉంది.



కిడ్నాప్‌కు యత్నించిన మహిళ



తల్లిదండ్రుల చెంతకు చేరిన బాలుడు

పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ పాఠశాలలో 1983-84 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన మురళీధర్, విశ్వనాథం, గోపాల్‌రావు, కసిమ్, సుభాష్ గురువులకు పాదాభివందనం చేసి పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఆ రోజులలో గురువులు అంకితభావంతో విధి నిర్వహణ నిర్వర్తిస్తూ నాణ్యమైన విద్యను అందించుటకు పరితపించేవారని, విద్యార్థుల పట్ల ప్రేమ ఆదరాభిమానాలు చూపిస్తూ తల్లిదండ్రుల ప్రాముఖ్యతను పోషిస్తూ, చక్కటి క్రమశిక్షణ, సన్మార్గంలో పయనించేటట్లు నేర్పించారని కొనియాడారు. కాగా చదువుకున్న రోజులలోని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత తరుణంలో ఎవరెవరు ఏం చేస్తున్నారని, తమ కుటుంబంలోని భార్య పిల్లల క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. 40 ఏండ్ల తర్వాత చదువుకున్న పాఠశాలలో చోట కలవడం ఆనందదాయకమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బెజుగం చంద్రశేఖర్, మారుతిరెడ్డి, పాముగాని పామయ్య, శ్రీదేవి డిప్యూటీ కలెక్టర్ నల్గొండ, వెంకట్ రాములు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంగారెడ్డి, నయ్యుమ్, రహమాన్, సత్యనారాయణ, పద్మ సుజాత, విజయ్‌కుమారి తదితరులు పాల్గొన్నారు

ఆపరేషన్ నిమిత్తమై మహిళకు ఓ నెగిటివ్ రక్తం సకాలంలో అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై లక్ష్మి (42) మహిళకు అత్యవసరంగా ఓ నెగెటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తం రక్తనిది కేంద్రాలలో లభించకపోవడంతో రెడ్డిపేట్ గ్రామానికి చెందిన ప్రశాంత్‌గౌడ్ మానవతా దృక్పథంతో స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచాడని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎంతో మంది రక్తదాతలు ప్రతిరోజు ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేయస్తున్నట్టు తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి రక్తదాత ప్రాణదాతనే అని అన్నారు. యువకులు రక్తదానం పట్ల అవగాహనను పెంచుకొని ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రక్తదాత ప్రశాంత్‌గౌడ్‌కు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరపున అభినందనలు తెలియజేశారు.

బాలరామయ్య భక్తిని చాటుకున్న మహిళ



రామమందిరం నమూనాతో నవనీత దంపతులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జానకంపేట్ గ్రామానికి చెందిన ఉప్పు నవనీత అనే మహిళ తనలో దాగున్న కలలు నైపుణ్యాలను, సృజనాత్మకతను వెలికి తీసింది. గత నెల 22వ తారీఖున అయోధ్యలో రామ మందిరంలో ప్రాణప్రతిష్ఠ జరిగిన నేపథ్యంలో కళాకారులు ప్రదర్శనాలతోపాటు నైపుణ్యాలను వెలికితీసి ప్రదర్శిస్తున్నారు. శ్రీరాముడు, సీతాదేవి అయోధ్య రామాలయం తమకు తోచిన నమూనాలను రూపొందిస్తూ ధర్మకోల్ డ్రైన్‌తో అయోధ్య మందిర నమూనాను రూపొందించారు. అయోధ్య రామ మందిర 0 రూపకల్పనకు నాలుగు రోజుల సమయం పట్టింది. పేపర్ అట్టలతో పాటు ధర్మకోల్ సీట్ల అన్ని రకాలు కలిపి కొంత నగదు ఖర్చు అయినట్లు తెలిపారు.

శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డికి ఘనంగా సన్మానం

నవతెలంగాణ-లింగంపేట్

ప్రముఖ శాస్త్రవేత్త జహీరాబాద్ పార్లమెంటు బిజెపి నేత పైడి ఎల్లారెడ్డికి ఆదివారం కామారెడ్డి జిల్లా, లింగంపేట్ మండల పీఎంపీఆర్ఎంపి అసోసియేషన్ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జిల్లా ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ అధ్వర్యంలో ప్రముఖ శాస్త్రవేత్త, జహీరాబాద్ పార్లమెంటరీ బీజేపీ నేత పైడి ఎల్లారెడ్డిని ఆయన ఫామ్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా పూర్వకంగా కలిశారు. ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో శుద్ధి జలాలను ఏర్పాటు చేసి ఎంతోమంది గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. యువతకు మారదర్శకంగా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. శాస్త్రవేత్తగా సేవలందించడం మా అదృష్టమన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కరోనా కష్టకాలంలో ఇతర దేశాలకు మందులు తయారు చేసేయడం జిల్లాకు మంచి పేరు వచ్చిందన్నారు, తాడ్వాయి మండలం దేవయ్యపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబం చెంది అంతర్జాతీయ జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, నక్క సీను తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలకిషన్ గౌడ్, విఠల్, ఓం ప్రకాష్, భీమ్‌రాజ్, చంద్ర శేకర్, రామారావు, మదునాల రాజు, రాజశేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



పైడి ఎల్లారెడ్డికి సన్మానం

మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

- కార్మిక సంఘం నాయకులు రవిశంకర్‌గౌడ్

నవతెలంగాణ-బోధన్

నిజాంషుగర్ ఫ్యాక్టరీ మూతపడడంతో అనారోగ్య సమస్యలతో, మన వేదనతో, ఉపాధి లేక మృతి చెందిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు ప్రభుత్వం 20 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరి చేయాలని కార్మిక సంఘం నాయకులు రవిశంకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ఫ్యాక్టరీ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని వాపోయారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీలు వేసినా వాటి ఫలితం ఏం లేదని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కమిటీ చేయడం జరిగిందని ఈ కమిటీపై తమకు పూర్తి నమ్మకం ఉందని, కావున త్వరలో ఫ్యాక్టరీ తెరిపించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఫ్యాక్టరీ తెరవడం వలన రైతులకు, కార్మికులకు ప్రయోజనం చేకూరుతుందని అంతేకాకుండా మరో వెయ్యి మంది నిరుద్యోగులకు ఉపాధి లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఈ కమిటీతో కాలయాపన చేయకుండా తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు అంతరాలు లేని విద్య అందించాలి

నవతెలంగాణ-కామారెడ్డి

విద్యార్థులకు అంతరాలు లేని విద్య అందించాలని, పేదలు ధనికులు అనే తారతమ్యం లేకుండా పిల్లలందరూ ఒకే రకమైన విద్యాలయాలలో చదివేందుకు కృషి చేయాలనే లక్ష్యంతో టీపీటీఫ్ ద్వితీయ రాష్ట్ర విద్యా మహాసభలు ఖమ్మంలో ఈనెల11, 12వ తేదీలలో నిర్వహిస్తున్న గోడపత్రికను ఆదివారం టిపిటిఎఫ్ రాష్ట్ర బాధ్యులు పాతూరి మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు టి.హనుమాండ్లు, టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కె.రమణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, అనిల్‌కుమార్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభల సన్నాహక సమావేశంలో టీపీటీఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పి.మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సమసమాజ స్థాపన ఒక విద్యా ద్వారా మాత్రమే సాధ్యమని, అటువంటి విద్యా నేడు అంగడిసరుకుగా మారి, ఉన్నవారికి ఒకరకంగా, లేనివారికి ఒకరకంగా అందుతుందని, అలా కాకుండా ప్రభుత్వం అంతరాలు లేని విద్యా అందించేందుకు కృషి చేయాలని పిలుపునిస్తూ ఈ నెల 11, 12వ తేదీల్లో ఖమ్మంలో జరిగే రాష్ట్ర 2వ టీపీటీఫ్ విద్యా మహాసభలను విజయవంతం చేసేందుకు ఉపాధ్యా యులు అధికసం ఖ్యలో తరలి రావాలని, అలాగే మహాసభలకు వక్తలుగా విద్యా వేత్త ఏ. నర్సింహారెడ్డి, ప్రొ. బుర్ర రమేష్, ప్రొ. ఖాసీం, అలాగే అతిథిగా బట్టి విక్రమార్క ఉప ముఖ్యమంత్రి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దినసరి సీతక్క తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఫ్ జిల్లా అధ్యక్షులు వై.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సిహెచ్. అనిల్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ డా.నాగభూషణం, జిల్లా ప్రతినిధులు కే. నలినీదేవి, సిహెచ్. లింగం, నరేంద్ర ప్రసాద్, చక్రపాణి, హిరణ్మయి, శ్రీవాణి, ప్రకాశం,తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

బెల్ట్ షాపులను మూసివేయాలి : కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామంలో టెండర్ల ద్వారా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను మూసివేయాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో వీడీసీ అధ్యక్షునికి, పాలకవర్గానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించడం కారణంగా గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల వారు మద్యానికి బానిసై రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని ప్రజల ప్రాణాలు, రోడ్డున పడుతున్న కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో బెల్టు షాపులు మూసివేయాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. అలాగే వీడీసీ ఆధ్వర్యంలో జమ, ఖర్చుల వివరాలు తెలపాలని సమావేశంలో కోరారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు



సమావేశంలో పాల్గొన్న పలువురు

శరవేగంగా పూర్తికావస్తున్న బైపాస్ రహదారి నిర్మాణం

నవతెలంగాణ-బోధన్

బోధన్ సమీపంలోని మద్రి మైసమ్మ ఆలయం నుంచి ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన అంతరాష్ట్ర బైపాస్ రహదారి పనులు శరవేగంగా జరుగుతు న్నాయి. మద్రి మైసమ్మ నుంచి నాగన్న పల్లి వరకు ప్రధాన రహదారి పూర్తయింది. బైపాస్ నిర్మాణంలో భాగంగా నాగన్ పల్లి వాగు వంతెన పనులు సాగుతున్నాయి. దాంతో ఆ మార్గంలో పనులు నెమ్మదించాయి. అలాగే సాలూర వద్ద మంజీర నదిపై నిర్మించిన వంతెన పనులు పూర్తయి రోడ్డు పనులు కూడా పూర్తి చేశారు.ఈ పిబ్రవరి నెలలో వంతెన ప్రారంభోత్సవం చేస్తున్నట్లు సూపర్ వైజర్లు తెలిపారు.ఈ మార్గంలో బైపాస్ రహదారి అందుబాటులో వస్తే మహారాష్ట్ర, , బొంబాయి తదితర దూర ప్రాంతాలకు రవాణా సౌకర్యం మెరుగుపడే అవకాశం ఉంది.



రోడ్డు పనులు పూర్తవుతున్న దృశ్యం

ఎస్ఐకి సన్మానం



ఎస్ఐని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డికి ఆదివారం పలువురు ప్రజాప్రతినిధులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. లింగంపేట మండల ఎస్సై ప్రభాకర్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసిన ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి లింగంపేట్‌కు బదిలీపై వచ్చారు. ఆదివారం బాధ్యతలు చేపట్టారు. నూతనంగా వచ్చిన లింగంపేట్ ఎస్సై చైతన్య కుమార్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు నాయకులు సహకరించాలని ఆయన సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రజల, నాయకుల సహకారం అవసరమన్నారు. ఎలాంటి వివాదాలు తలెత్తకుండా చూడాలన్నారు. సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బుర్ర నారాగౌడ్, ఎల్లమయ్య, ఫతియోద్దీన్, డాక్టర్ రాజు, రఫీకోద్దీన్, ప్రసాద్‌గౌడ్, జక్సాని రవి, నగేష్, సాయిరాం, రియాజ్, రాజు, రామాగౌడ్ తదితరులున్నారు.

పాదయాత్ర ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండివార్ విజయ్



పాదయాత్రలో బండివాజ్ విజయ్‌కుమార్

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని షిరిడీ సాయిబాబా ఆలయం నుంచి బాన్సువాడ నియోజకవర్గం పరిధిలో గల నెమ్లి గ్రామంలోని షిరిడి సాయిబాబా ఆలయానికి ఆదివారం ఉదయం భక్తులు పాదయాత్ర ద్వారా వెళ్లే కార్యక్రమానికి మద్నూర్ గ్రామ మేజర్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి డాక్టర్ బండి వార్ విజయ్ ఆదివారం ఉదయం పాదయాత్ర ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. పూజల అనంతరం పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి ప్రారంభించారు. మద్నూర్ మండల కేంద్రం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాదయాత్ర ద్వారా నెమిలి శిరిడి సాయిబాబా ఆలయానికి బయలుదేరారుజ భక్తులు ప్రతి సంవత్సరం ఏడాదికి ఒకసారి పాదయాత్ర ద్వారా బయలుదేరడం మంచి భక్తి మార్గమని ప్రత్యేక అధికారి పేర్కొన్నారు.

గ్రామీణ క్రీడలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు

నవతెలంగాణ-బాల్కొండ

గ్రామీణ క్రీడలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని అన్నారు. బాల్కొండలో వినోద్‌కుమార్ మెమోరియల్ పోటీల్లో తెలంగాణ గ్రామీణ క్రీడలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్ పేర్కొన్నారు. కబడ్డీ ఆటకు కూడా ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. బాల్కొండ, మెండోరలో యువ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినోద్ కుమార్ మెమోరియల్ స్మారక కబడ్డీ, వాలీబాల్ పోటీలను మెండోరా మండలాల పరిధిలో ఉన్న గ్రామాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి యువ యూత్ ఆధ్వర్యంలో వినోద్ కుమార్ మెమోరియల్ స్మారక కబడ్డీ క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ క్రీడల్లో రాణిస్తున్న గ్రామీణ క్రీడాకారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు నాగేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్, చరణ్, నరేందర్ గౌడ్, క్రీడా ఉపాధ్యాయులు యువకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నవతరం తెలుగు దినపత్రిక
నిజామాబాద్
సోమవారం | ఫిబ్రవరి 05, 2024 | www.navatelangana.com

గావ్ చలో అభియాన్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో రేపటి నుంచి ఈ నెల 8 వరకు పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే 'గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం అభియాన్)' కార్యక్రమం చేపడుతున్నట్లు జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దినేష్ కులాచారి మాట్లాడుతూ.. రేపటి నుంచి ఈ నెల 8 వరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రతీ ఒక్కరు 24 గంటల పాటు శక్తి కేంద్ర ప్రముఖ్ నుంచి జాతీయ స్థాయి అధ్యక్షుని వరకు పల్లెల్లో, నగరాలలో పర్యటించనున్నారని అన్నారు. రాబోయే లోకసభ ఎన్నికల్లో 51 శాతం ఓట్లు సాధించడమే లక్ష్యంగా కార్యకర్తలను, పార్టీని పటిష్టం చేయడానికి ఈ పల్లెకు పోదాం అభియాన్ ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గావ్ చలో అభియాన్ జిల్లా కన్వీనర్ స్వామి యాదవ్, జిల్లా కో కన్వీనర్ సందీప్ కుమార్, పార్లమెంట్ కన్వీనర్ గద్దె భూమన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్‌కర్ లక్ష్మీ నారాయణ, జిల్లా మీడియా ఇంచార్జ్ జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ మీటింగ్ రద్దు

నవతెలంగాణ-మోపాల్

ఈనెల 5న డిచ్‌పల్లి జీ కన్వెన్షన్ సెంటర్లో జరగవలసిన రూరల్ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం అనివార్య కారణాలవల్ల రద్దు చేశారని, కార్యకర్తలందరూ గమనించాలని జడ్పిటిసి కమల నరేష్ పేర్కొన్నారు. కేటీఆర్ ఏ రోజు వస్తారో ఆ తారీకును రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలియజేస్తారని అన్నారు.

ప్రభుత్వానికి, వినియోగదారులకు తీవ్ర నష్టం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రైస్ మిల్లులు, ప్రభుత్వానికి, వినియోగదారులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని నిజామాబాద్ జిల్లా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్‌కుమార్, కార్యదర్శి నందు ప్రవీణ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కొనకాల సాయికుమార్ రెడ్డి, బానోతు సందీప్ అన్నారు. నిజామాబాద్ ప్రతినిధులు సమావేశం ఫిబ్రవరి 3, 4న జరిగిన రెండు రోజుల వినియోగదారుల జాతీయ సమావేశాలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రైస్ మిల్లులు, ప్రభుత్వానికి, వినియోగదారులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని అన్నారు. ఆహార కల్తీ, బంగారు, వెండి ఆభరణాలలో హానికరమైన కాడ్మియం కల్తీ, నాసిరకం ప్లాస్టిక్ బాటిల్స్‌లో దగ్గు మందుల అమ్మకాలపై నిజామాబాద్ నుండి హాజరైన వినియోగదారుల ప్రతినిధులు కంజుమర్ కన్ఫెడ్రెషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) అధ్యక్షుడు డాక్టర్ అనంత శర్మకు విన్నవించారు. వినియోగదారుల రక్షణ చట్టం 2019 పరిధిలో సత్వరమే సంబంధితులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వినియోగదారుల జాతీయ కమిటీ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్, సిఏటిసిఓ అధ్యక్షుడు శంకర్ లాల్ చౌరాసియా పాల్గొన్నారు.

రైస్ బ్యాగ్ చాలెంజ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలో ఎన్ని సంవత్సరాలుగా నిరుపేదలకు ఫుడ్ బ్యాంక్ ద్వారా భోజనాన్ని అందిస్తున్నారు. అందులో భాగంగానే ఈనెల 1 నుండి 14 వరకు రైస్ బ్యాగ్ చాలెంజ్ కార్యక్రమం చేపట్టారు. ఈనెల 14 కు ఫుడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి 9 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వారు ప్రతినిత్యం నిరుపేదలకు భోజనం ఏర్పాటు చేయుటకు రైస్ బ్యాగ్ చాలెంజ్ నిర్వహించారు. అందులో భాగంగానే చాలామంది రైస్ బ్యాగ్ చాలెంజ్ స్వీకరిస్తూ నిరుపేదలకు కనీసం భోజన సౌకర్యమైన కల్పించాలని సదుద్దేశం ఉన్న వారు ఫుడ్ బ్యాంకుకు రైస్‌ని అందిస్తున్నారు. ఈ చాలెంజ్ ను స్వీకరించే వారు ఎవరైనా ఈ ఫోన్ నెంబర్ 9966830143 ఫోన్ చేసి రైస్ బ్యాగ్ ని అందించాలని ఫుడ్ బ్యాంక్ వ్యవస్థాపకులు నవీన్ (చంటి) నవ తెలంగాణ తెలుగు దినపత్రిక కు తెలిపారు. రైస్ బ్యాగ్ ఛాలెంజ్ స్వీకరించి, అందించే వారి వద్దకే ఫుడ్ బ్యాంక్ వాహనమే వచ్చి రైస్ బ్యాగ్‌ని తీసుకుంటారని చెప్పారు.

అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

- రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు



మాట్లాడుతున్న కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రశాంత్

నవతెలంగాణ-ఆర్మూర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందని రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్ అన్నారు నియోజకవర్గంలోని నందిపేట్ మండలం ఖుదావంద్‌పూర్‌లో ఆదివారం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమనికి ముఖ్యఅతిథి విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడుతూ.. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నియోజక వర్గ నాయకులు జిల్లా మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షులు గొర్త రాజేందర్, నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, డీసీసీ ఉపాధ్యక్షులు పెంట ఇంద్రుడు, కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజేందర్ , ఎన్ ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు శశి, మండల కాంగ్రెస్ నాయకులు తుక్కన్న, తోట మహేష్, ఖుదావంద్‌పూర్ గ్రామశాఖ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండు హరీష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఏడ్డిగారి నిఖిల్, పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను డిఇఓ సందర్శించాలి

- ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు



మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలో గల అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ని జిల్లా విద్యాశాఖ అధికారి సందర్శించాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్‌ఎఫ్‌ఐ నిజామాబాద్ హాస్టల్ యూనిట్ కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోగల ఖిల్లా చౌరస్తా ప్రాంతంలో గల అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ కమిటీ కార్యదర్శి బాబురావు మాట్లాడుతూ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో మెనూ ప్రకారం చికెన్ పెట్టాలని, కానీ బిల్స్ రాని కారణంగా టెండర్ వేసిన వ్యక్తి పెట్టలేదని తెలిపారు. గుడ్లు కూడా పెట్టడం లేదని, దానితో పాటు కుళ్లిపోయిన కూరగాయలు ఉన్నాయని, స్కూల్ హెడ్మాస్టర్‌తో మాట్లాడితే సమస్య పరిష్కరిస్తామని అన్నారని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఈ స్కూలు వెంటనే సందర్శించాలని అన్నారు. కార్యక్రమంలో హాస్టల్ యూనిట్ కమిటీ సభ్యులు వరదరాజు, సజన్, శివ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

- ఇన్‌కంట్యాక్స్ సమస్య పరిష్కరించాలి
- తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ నామ్‌దేవ్‌వాడలో ఆదివారం జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి పెండింగ్ డిఏ లను వెంటనే విడుదల చేయాలని, నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో అనుమతించాలని, ఫిట్మెంట్ 30శాతం అనుమతించాలని అన్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర సంఘం పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని సన్నాహక సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి పదవ తేదీన పెన్షనర్ల కుటుంబ సమ్మేళనాన్ని నిర్వహించాలని తీర్మానించారు. ఈ సభకు ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త దేవి, కామారెడ్డి పోలీసు సూపరెండెంట్ సింధు శర్మను ఆహ్వానించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించి సన్నాహకంగా మహిళ పెన్షనర్లతో ఈనెల 8న మల్లు స్వరాజ్యం ట్రస్టు భవనం



మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు

నిర్ణయించామన్నారు. దీనికి సంబంధించి మహిళా పెన్షనర్లు సమావేశానికి తప్పక రావాలని కోరారు. బోధన్, ఆర్మూర్, నిజామాబాద్ డివిజన్ల కార్యవర్గాలను పునర్ నిర్మించాలని, దీనికి సంబంధించి వెంటనే తేదీలను డివిజన్ నాయకులు తెలపాలని కోరారు. నిజామాబాద్ జిల్లాలోని ఈపీఎస్ పెన్షనర్లను ఐక్యపరిచి ఆందోళన, సంఘ నిర్మాణం తదతర కార్యక్రమాల నిర్వహణకు అద్దంకి ఉషాన్ (బోధన్)ని జిల్లా కన్వీనర్‌గా ఎంపిక చేశామన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులను ఆర్గనైజ్ చేయటంకోసం ఈ వీ ఎల్ నారాయణను ఎన్నుకున్నామని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల ఇన్కమ్ టాక్స్ సమస్యలపై వెంటనే డిటిఓని కలిసి పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. సంఘం పక్షాన త్వరలో మెడికల్ క్యాంపును నిర్వహించాలని తీర్మానించారు.

చక్కగా చదివి సైంటిస్టులుగా ఎదగాలి

- జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు
- ఆక్స్‌ఫర్డ్‌లో జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విఠల్‌రావు హాజరవగా, ట్రస్మా పట్టణ అధ్యక్షులు ధర్మరాజు, పాఠశాల నిర్వాహకులు మామిడాల మోహన్, జీఆర్ఎమ్ సొసైటీ అధ్యక్షులు నరేష్ బాబు హాజరయ్యారు. తొలుత జన విజ్ఞాన వేదిక కన్వీనర్ చెలిమెల రాజేశ్వర్ మాట్లాడుతూ.. దైనందిక జీవితంలో సైన్స్ ప్రాధాన్యత ఎంతో ఉందని, మూఢనమ్మకాలకి వ్యతిరేకంగా జన జీవితంలో సైన్స్ ప్రాధాన్యతని తెలియజేస్తూ జనవిజ్ఞాన వేదిక ఎన్నో కార్యక్రమాల్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన కలిగిస్తూ వారికి ఎన్నో రకాల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని అన్నారు. ముఖ్యఅతిథిగా



మాట్లాడుతున్న జడ్పీచైర్మన్ విఠలరావు

విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకొని చక్కగా చదివి సైంటిస్టులుగా ఎదగాలని హితవు పలికారు. ట్రస్మా పట్టణ అధ్యక్షులు ధర్మరాజు మాట్లాడుతూ.. చిన్న నాటి నుండి విద్యార్థుల్లో సామాజిక స్పృహ అలవాటు చేసుకోవాలని విజ్ఞాన శాస్త్రాన్ని అవపోసన పట్టుకొని జీవితంలో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని కోరారు. పాఠశాల నిర్వాహకులు మోహన్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఒక నిర్దిష్టమైన గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని తదనుగుణంగా ప్రణాళిక వేసుకొని కష్టపడినట్లయితే తప్పనిసరిగా అనుకున్న గమ్యాన్ని చేరుతారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల స్థాయిలో నిర్వహించిన చెకుముకి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 30 మండలాల్లోని పాఠశాలల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు బహుమతులను, ప్రశంసా పత్రాన్ని, పాల్గొన్న విద్యార్థులకు ప్రశంస పత్రాలను ముఖ్య అతిథులు అందజేశారు. ఈ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఈనెల 9, 10, 11వ తేదీల్లో జనగాంలో రాష్ట్ర స్థాయి పోటీలుంటాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు జీఆర్ఎం సొసైటీ ఆధ్వర్యంలో భోజన వితరణ జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సైన్స్ ప్రజెంటేషన్ "మిరాకిల్ ఎక్స్పోజర్" లో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీశైలం, అనూష ప్రదర్శన ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. పాఠశాల హెడ్ మాస్టర్ వి.రమణ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో..

- సత్యశోధక్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులకు ప్రశాంసపత్రాలు అందజేత

నవతెలంగాణ-సిరికొండ

జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబురాలు-2023లో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో సత్యశోధక్ విద్యార్థులు పాల్గొని ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ద్వితీయ స్థానం పొందారని పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. పాఠశాలకు చెందిన భార్గవ్ రెడ్డి, యశస్విని, కృతిక జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభను చాటారని చెప్పారు. జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, జె వి వి జిల్లా ఇంచార్జ్ చెలిమెల రాజేశ్వర్, ట్రస్మా పట్టణ అధ్యక్షులు ధర్మరాజు చేతుల మీదుగా బహుమతులు, ప్రశంస పత్రాలు అందుకున్నారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సతీష్, జె వి వి ప్రతినిధులు మోహన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తా

- పంచముఖి మున్నూరు కాపు సంఘం

నవతెలంగాణ-కంఠేశ్వర్

పంచముఖి మున్నూరు కాపు సంఘం షిర్డీ సాయి నగర్ వినాయక నగర్ అధ్యక్షుడిగా హరిదాసు సాయి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుల చారి సంతోష్, కోశాధికారిగా ఎల్మల శంకర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు హరిదాసు సాయిరెడ్డి మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల కాలపరిమితి (2024-25)కోసం పంచ ముఖి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోవడంతో తనపై బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఎల్లపుడు సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటానని, సంఘ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, అందరి సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధిలో దూసుకుపోయేలా తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రధాన కార్యదర్శి కోసం ఇద్దరు పోటీ పడగా కులచారి సంతోష్ తన ప్రత్యర్థిపై అత్యధిక ఓట్లు సాధించి గెలుపొందారు. ఈ సందర్భంగా రెండు సంవత్సరాల పాటు సేవలందించిన పూర్వ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి ఆమ లడ్డు శంకర్, వైసాక్షి సంతోష్, ఎల్మాల శంకర్‌ను నూతన అధ్యక్ష, కార్యదర్శులు సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులను సంఘ సభ్యులు పూలమాల, శాలువాతో సత్కరించారు. త్వరలో మిగితా కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని అన్నారు. కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు ఆమ లడ్డు శంకర్, పూర్వ ప్రధాన కార్యదర్శి వైశాక్షి సంతోష్, గౌరవ కుల పెద్దలు శ్రీశైలం, ఉప్పు సంతోష్, బంటు గంగాధర్, హరిదాసు మారుతి, బొబ్బిలి కిషన్, దారం



ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు

పోతన్న,సంబారి మోహన్, మిద్దె రవి, ఆంజనేయులు, ధర్మేందర్,జగదీష్, రవీందర్, శ్రీనివాస్, చిట్టి నారాయణ రెడ్డి, శ్రీనివాస్, రఘునందన్, రాజ కిషన్, కర్క రమేష్, అంజి రెడ్డి,శని శెట్టి నాగేష్, మహేష్, తిర్మల్, నాగుర్ల రాజేందర్, ముత్యం, ప్రదీప్, రాజన్న పాల్గొన్నారు.

టిఎంపిహెచ్‌ఈయు అధ్యక్షులుగా రవిచందర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



తెలంగాణ మెడికల్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టిఎంపి హెచ్‌ఈయు) జిల్లా అధ్యక్షులుగా రవిచందర్ ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సమావేశం నిజామాబాద్ జిల్లా బ్రాంచ్ ఎంప్లాయిస్ జనరల్ బాడీ సమావేశం సుభాష్‌నగర్‌లోని రిషి స్కూల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా శాఖకు ఎన్నికలకు ఎన్నికల అధికారిగా రాష్ట్ర చీఫ్ అసోసియేట్ ప్రెసిడెంట్ జి. రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్పె రవీందర్, అసిస్టెంట్ ఎన్నికల అధికారి అధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీలో జిల్లా అధ్యక్షుడు కె. రవి చందర్, జిల్లా కార్యదర్శి జె.రవీందర్, జిల్లా కోశాధికారి టి. రవి, జిల్లా ఉపాధ్యక్షులుగా పి.మధుకర్, బి.నారాయణ, గంగనర్సు, శ్రీధర్, జిల్లా సంయుక్త కార్యదర్శులుగా టి.వినోద్, వనజ, జి.రజిత, డి.రాజేందర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జానకి, కె.మధు సుధన్, రజనీ, శివలీల, జిల్లా ఈసీ సభ్యులుగా లక్ష్మి, లత, పి.సవిత, సరితను ఎన్నుకున్నారు.

మహిళా సాధికారత బిజెపితోనే సాధ్యం

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

మహిళా సాధికారత బిజెపితోనే సాధ్యం అవుతుందని నిజామాబాద్ అర్బన్‌ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం ఇందూర్ పాటిదార్ భవన్‌లో మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శక్తి వందన్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్త్రీ జాతి స్వేచ్ఛ, సమానత్వం వారి హక్కుల కోసం మహిళా సాధికారత కోసం అనాది కాలం నుండి ఎన్నో ఉద్యమాలు, అణచివేతలు చూస్తూ వస్తున్నామని తెలిపారు. మహిళా సాధికారత అంటే ఒక రోజు మహిళా దినోత్సవం అని పెట్టి ఆ రోజు వారిని గౌరవించి తరువాత వంటిల్లుకు పరిమితం చేయడం కాదని అన్నారు. నిజమైన మహిళా సాధికారత అంటే స్త్రీ లు తమ హక్కులను, బాధ్యతలను తెలుసుకొని తనకున్న శక్తి యుక్తులను సమగ్రంగా ఆవిష్కరించుకొని అందిన అన్ని అవకాశాలను వినియోగించుకొని తనకు తన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

కుటుంబానికి, సమాజానికి, దేశానికి, ప్రపంచానికి ఉపయోగపడటమే నిజమైన మహిళా సాధికారత అని అన్నారు. అందులోనే భాగంగా విద్య, ఉపాధి,వైద్య కళ, సాహిత్య, క్రీడా, రాజకీయ ఇలా అన్ని రంగాలలో పురుషులతో పాటు సమాన అవకాశాలు కల్పించే బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని తెలిపారు. మహిళల సాధికారత లో భాగంగా చట్టసభల్లో కూడా వారికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మహిళా రిజర్వేషన్ బిల్ తీసుకురావడం జరిగిందని అన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్, జన్ ధన్ అకౌంట్స్, స్వచ్ భారత్ కింద మరుగుదొడ్ల నిర్మాణం,ముద్ర లోన్స్, సుకన్య సమృద్ధి యోజన ఇలా అనేక సంక్షేమ పథకాలు మహిళల అభివృద్ధికి వారి సాధికారతకు పని చేస్తున్న పార్టీ బిజెపి అని అన్నారు కార్యక్రమంలో తెలంగాణ శక్తి అభియాన్ ఇంచార్జ్ ఆకుల విజయ, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, మహిళా మోర్చా పార్లమెంట్ ఇంచార్జ్ స్రవంతి రెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ మహిళా శక్తి వందన్ అభియాన్ కో కన్వీనర్ భోగ శ్రావణి, అధ్యక్షురాలు ప్రవళిక, పల్లె గంగారెడ్డి, ప్రభారీ వెంకటరమణి, పెద్దోళ్ళ గంగారెడ్డి, నాగోళ్ళ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గురుకుల ప్రతిభా కళాశాల (సిఈఓ) పరీక్ష



నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాల (సిఈఓ), ధర్మారం-బి లో ఆదివారం టిఎస్‌డబ్ల్యూఆర్ సీఈఓ సెట్-2024 టిఎస్ డబ్ల్యూఆర్ సీఈఓ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ల కొరకు) అనే ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 504 మంది విద్యార్థులను అలాట్ చేయగ 494 మంది హాజరు అయ్యారని పరీక్ష ప్రశాంతంగా ముగుసిందని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సమన్వయకర్త బి. సంగీత తెలిపారు. నిజామాబాద్ జిల్లా మొత్తంలో (6) పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించగ మొత్తం 2747 మంది విద్యార్థులకు గాను 2659 (97) మంది ఈ పరీక్షకు హాజరు కాగా 88 (3శాతం) మంది గైర్హాజరయ్యారని చెప్పారు. ధర్మారం-బి పరీక్షా కేంద్రంలో పరీక్షా సజావుగా నిర్వహించడం కొరకు డిగ్రీ కళాశాల బాలికల ఆర్మూర్‌ను నియమించారు. ఆర్సిఓ అలివేలు పరీక్షా కేంద్రంను సందర్శించి పరీక్షా నిర్వహణను పరిశీలించారు.

గుడిసె వాసులకు మౌలిక వసతులు కల్పించాలి

- అర్బన్ ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని దుబ్బా ప్రాంతంలో నివసిస్తున్న గుడిసె వాసులకు మౌలిక వసతులు కల్పించాలని ఇండ్లు, ఇళ్ల స్థలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తకు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. దుబ్బప్రాంతంలో సర్వేనెంబర్ 171,172 లలో గల ప్రభుత్వ భూమిలో రెండు సంవత్సరాలుగా 300కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని తెలిపారు. విద్యుత్తు, తాగునీటి సౌకర్యం లేదని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి కరెంటు మీటరు ఇవ్వాలని, తాగునీటి సమస్య పరిష్కారం కోసం మున్సిపల్ వాటర్ ట్యాంకర్‌ను పంపించాలని కోరారు, ఇండ్ల పట్టాలు ఇప్పించి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి

ఉంటుందని, త్వరలోనే అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇండ్లు ఇళ్ల స్థలాల సాధన కమిటీ కన్వీనర్ మల్యాల గోవర్ధన్, కమిటీ సభ్యులు గట్ల గంగాధర్, శ్రీధర్, మునావార్, మీరా, రాంచందర్, జమీర్, రిహానా బేగం, అంజయ్య, గుడిసె వాసులు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం శ్రద్ధానంద్ గంజ్ కూరగాయల హమాలి వర్కర్స్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శికి సమ్మె నోటీస్ అందజేశారు. ఈసందర్భంగా హమాలి అధ్యక్షులు మోహన్ శివకుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చారని అన్నారు. రైతులు ఆ చట్టాలను ఉపసంహరించుకోవాలని 13 నెలలపాటు రైతులు ఉద్యమం చేపట్టారన్నారు. అలాగే ఎన్నో ఏళ్ల నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మార్చే విధంగా ఈ ప్రభుత్వ విధానాలు కొనసాగుతున్నాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ప్రజలకు, కార్మికులకు, రైతులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హమాలీ కార్మికులు రాజు, గంగాధర్, రమేష్, శీను, ఫెరోజ్, ఇసుఫ్ ఖాన్, మల్లేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
సోమవారం | ఫిబ్రవరి 05, 2024 | www.navatelangana.com

స్టాండింగ్ బోర్డ్ జంప్‌లో అతర్వకు మొదటి స్థానం

నవతెలంగాణ-బిచ్కుంద



జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ క్రీడా ప్రాంగణంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో అండర్ 8 బాలుర విభాగంలో బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన అతర్వ స్టాండింగ్ బోర్డ్‌జంప్‌లో మొదటి స్థానంలో నిలిచి మెడల్ సాధించడమే కాకుండా రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన వ్యాపారస్తులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అభినందనలు తెలిపారు.

ఊట్‌పల్లి మాజీ సర్పంచ్‌కు సన్మానం

నవతెలంగాణ-బోధన్



బోధన్ మండలం ఊట్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్‌కు ఏఎంసీ డైరెక్టర్ వినోద్ నాయక్‌ను ఆదివారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కృష్ణ గుప్త మాట్లాడుతూ గత 5 సంవత్సరాల పరిపాలన కాలంలో తనకు సహకరించిన గ్రామ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం మంజూరి చేసిన నిధులతో ఆహ్లాదకరమైన పల్లె ప్రకృతివనం, వైకుంఠధామం, కంపోస్ట్ షెడ్, సీసీ రోడ్లు, మురికి కాలువలు, బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి చేశానని తెలిపారు. తనకు సహకరించిన గ్రామ ప్రజలకు మరిచిపోలేనని పేర్కొన్నారు.

ఐదేళ్ల పాలన సంతృప్తినిచ్చింది

- తాజా మాజీ సర్పంచ్ కొక్కు విజయ్ కుమార్



సన్మానించిన పలువురు

నవతెలంగాణ-ఎడపల్లి

ఐదేళ్ల పాలన సంతృప్తి నిచ్చిందని తాజా మాజీ సర్పంచ్ కొక్కు విజయ్ కుమార్ తెలిపారు. మండలంలోని ఎమ్మెస్సీ ఫారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పాలకవర్గానికి శాలువాలతో సత్కరించి జ్ఞాపకాలను అందజేసి సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ విజయ్‌కుమార్ మాట్లాడారు. సన్మాన కార్యక్రమంలో ఎడపల్లి మండల పరిషత్ అధికారి సుభాష్ చంద్రబోస్, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న ప్రియ, ఉపసర్పంచ్ సమీర్ ఖాన్, బిల్ కలెక్టర్ కృష్ణ, గంగ జ్యోతి, నసీమా, లక్ష్మి ఆశావర్కర్ సంధ్య, పంచాయతీ పాలకవర్గం, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి

- జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

ఉద్యమంలో పనిచేసిన, ఉద్యమ నాయకులను, కార్యకర్తలను మోసం చేసి అధికారంలోకి వచ్చి, మోసపూరిత హామీలను ఇచ్చి నెరవేర్చని మీరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలోకి రావడానికి, దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాలు, నిరుద్యోగులకు జీవనభృతి, రైతులకు ఉచితంగా రసాయన ఎరువులు, వంటి మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, మీరిచ్చిన హామీలనే నెరవేర్చక ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. మోసపూరిత హామీలపై వివరణ ఇవ్వవలసిన బాధ్యత మీపై ఉందని, వాటిపై సమాధానం చెప్పకుండా, నిన్న, మొన్న అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతూ, బావ బామ్మర్దులు అధికారం పోగానే మతిపోయి మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరిస్తున్నామని తెలిపారు. దమ్ముంటే నువ్వు ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేవో చెప్పి, ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించే పద్ధతులు నేర్చుకో, సీఎం రేవంత్‌రెడ్డి, ఏ ఎమ్మెల్యే అపాయింట్మెంట్ అడిగిన ఇస్తానని హుందాగా చెప్పారు. మీ నాన్న కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు, బాబా బామ్మర్దులు, బావ చెల్లి తప్ప ఏ మంత్రికి కూడా అపాయింట్మెంట్ ఇవ్వని రోజులు గుర్తుకొస్తలేవా? మీరు ఇలాగే మాట్లాడితే, గతంలో గడీలకు తాళాలు వేసినట్లు, ఇప్పుడు కూడా మీ దొరల గడీలకు తాళాలు వేసి తెలంగాణ పొలిమేరలను దాటించే సమయం వస్తుంది తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

జుక్కల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా విజయ్ భాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ-బిచ్కుంద



వచ్చే లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ అధిష్టానం యువతకు పెద్దపీట వేసే విధంగా వేగంగా పావులు కదపుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపులో కీలకపాత్ర పోషించిన వారికి బాధ్యతలు అప్పగించింది. అందులో భాగంగానే తెలంగాణలోని నియోజకవర్గ యూత్ ఇన్చార్జిలను ఆ పార్టీ నియమించింది. లోక్ సభ ఎన్నికలలో భాగంగా జుక్కల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇన్చార్జిగా విజయ్ భాస్కర్ రెడ్డిని అధిష్టానం నియమించింది.

ఈ సందర్భంగా విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గంలోని గ్రామాల్లో యువతను ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల వల్ల ప్రజలకు కలిగే ఉపయోగాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సురభి ద్వివేది, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, జుక్కల్ శాసనసభ్యులు తోటలక్ష్మీకాంతరావు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ రామర్తి గోపి, ప్రతాప్ రెడ్డిలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.జుక్కల్

శివ భక్తుల పాదయాత్ర



పాదయాత్రకు బయలు దేరిన శివ భక్తులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండల పరిసర ప్రాంతాలకు చెందిన శివభక్తులు (స్వాములు) ఆదివారం బోధన్ ఏకపక్ష శివాలయం నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రం వరకు పాదయాత్ర చేపట్టారు. వీరికి ఆలయ పూజారులు, శివ భక్తులు ఘనంగా సాగనంపారు.

విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తప్పక రావాలి

- ఎడపల్లి గ్రామ యువకుల ఆహ్వానం



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న యువకులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో హిందూ సామ్రాట్ శ్రీ చత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన శుభ సందర్భంలో ఈనెల 19న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు గానూ ఎడపల్లి గ్రామ యువకులు బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో యువకులు మర్యాద పూర్వకంగా కలిసి హిందూ సామ్రాట్ శ్రీ ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనకు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. బోధన్ ఎమ్మెల్యేను కలిసిన వారిలో కందగట్ల రామచందర్, మల్లెపూల శ్రీనివాస్, లక్ష్మణ్‌గౌడ్, అభినయ్, చేతన్ తదితరులున్నారు.

పండరిపూర్‌కు గాంధారి నుంచి విఠలేశుని భక్తుల పాదయాత్ర



పాదయాత్రలో వెళ్తున్న భక్తులు

నవతెలంగాణ-గాంధారి

మండలం నుంచి పండరిపూర్‌కు గాంధారి నుంచి వార్కారి భక్తులు పాదయాత్ర ప్రారంభించారు. పాదయాత్ర ప్రారంభించిన భక్తులను గాంధారి ఎంపిటిసి అండ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తూర్పు రాజు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా తూర్పు రాజులు మాట్లాడుతూ.. నేడు సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలు అలవర్చుకోవాలని సన్మార్గంలో నడవాలని మన ప్రాంతం సుభిక్షంగా ఉండాలని కోరుతూ పాద యాత్ర చేపడుతున్న భక్తులకు శుభాకాంక్షలు తెలియ పరుస్తూ వీడుకోలు పలికారు. ఈ కార్యక్రమంలో సంఘ ని బాబా, రమేష్ పటేల్, రాజు, సంతోష్, పండరిపూర్ భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కందికుప్పకు నిప్పు

- గుర్తుతెలియని దుండగుల దుశ్చర్య
- రూ.లక్షా 20 వేలు ఆస్తి నష్టం
- బోరున విలపిస్తున్న కుటుంబ సభ్యులు



కాలిపోలి బూడిదయిన కందికుప్ప

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని చద్మల్ గ్రామంలో చద్మల్ శివారులో గల చాకలి ఈప్ప ప్రాంతంలో గైని తెల్ల సాయులు అనే రైతు తాను పడించిన కంది పంటను కోసి కుప్ప వేశారు. అయితే ఆ కుప్పకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. రైతు ఉదయం వెళ్లి చూసే వరకు కందికుప్ప మొత్తం బూడిదై ఉంది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ ఎవరో నాకు గిట్టని వాళ్ళు కందికుప్పను నిప్పు పెట్టారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 13 క్వింటాళ్ల కందుల అయ్యేవని రూ.1,20,000 వరకు నష్టం వాటిల్లినట్టు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని రైతు వేడుకున్నాడు. సంవత్సరం పండించిన పంట డబ్బులు చేతికొచ్చే సమయంలో బూడిద పాలు అయిందని కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-కామారెడ్డి



ఉప్పల్వాయి-కామారెడ్డి రైల్వేస్టేషన్‌ల మధ్య ఒక గుర్తు తెలియని పురుషుని మృతదేహం ఉన్నట్లు కామారెడ్డి రైల్వే ఎస్సై తావునాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం సుమారు 8 గంటల ప్రాంతంలో ఉప్పల్వాయి కామారెడ్డి, కేయం నెంబర్ 507/7-8, వద్ద మృతదేహం ఉందని మృతుని వయస్సు సుమారు 35 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని, మృతుడు ఏదో గుర్తుతెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మృతుడు మృతిచెందిన నాటికి అతని ఎత్తు 5.5, రంగు చామన చాయ, అతడు వేసుకున్న బట్టలు బౌన్‌కలర్ నైట్ పాయింటు, నేవీ బ్లూ అండర్వేర్, ఫిట్ కలర్‌ఫుల్ అంగి అతని ఒంటిపై ఉందన్నారు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తుపడితే 9703217723, 9866416566 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఎమ్మెల్సీగా నియామకమైన మహేష్‌కుమార్‌గౌడ్‌కు సన్మానం



నవతెలంగాణ-దోమకొండ

రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యేల కోట ద్వారా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన మహేష్ కుమార్‌గౌడ్ ఎమ్మెల్సీగా నియామకమైన సందర్భంగా దోమకొండ జడ్పీటిసి సభ్యుడు తీగల తిరుమల్‌గౌడ్ ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలోని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నిమ్మశంకర్, నాయకులు సీతారాం మధు, పందిరి మధుసూదన్‌రెడ్డి, కదిరే గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ గ్రామంలో లక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-మద్నూర్



మద్నూర్ ఉమ్మడి మండలంలోని నూతనంగా ఏర్పడిన డోంగ్లీ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఆదివారం నూతనంగా నిర్మించిన ఆలయంలో లక్ష్మమ్మ విగ్రహస్థాపన అలాగే శిఖర స్థాపన కార్యక్రమాలను బిచ్కుంద మండలంలోని కథగావ్ మల్లికార్జునస్వామి అప్ప పూజ కార్యక్రమాలతో నిర్వహించారు. గ్రామ ప్రజలు విగ్రహ ప్రతిష్టాపన శిఖర స్థాపన జరుపుకోవడం మల్లాపూర్ గ్రామంలో ఆదివారం పండుగ వాతావరణం కనిపించింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త అమృత్వర్ శ్రీకాంత్, లక్ష్మణ్ పటేల్, రామ్‌గొండ, సంతోష్, హనుమంత్, సురేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని మాల్‌తుమ్మెద గ్రామంలో ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ మాధవ నంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. అదేవిధంగా 108 మంది జంటలతో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి

- కౌన్సిలర్లు

నవతెలంగాణ-కామారెడ్డి



క్రీడాకారులు ఓటమి గెలుపులను సమానంగా తీసుకోవాలని 12, 35 వ వార్డ్ కౌన్సిలర్లు కాసర్ల గోదావరి స్వామి, పోలీస్ కష్టాజిరావు అన్నారు. ఆదివారం కాసర్ల విహార్‌లో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పెంపొందించుకోవాలన్నారు. పోటీలలో గెలుపొందిన విన్నర్ లకు పదివేల నగదు బహుమతిలతో పాటు మెమోంటో అందజేశారు. వారం రోజుల నుండి పోటీలను నిర్వహించగా ప్రథమ బహుమతి పోలీస్ రాఘవేంద్రరావు, స్వామిరెడ్డి గెలుచుకోగా ద్వితీయ బహుమతులను రామ---కష్ణ, విష్ణులు గెలుపొందారు. కార్యక్రమంలో ఏ ఏం సి డైరెక్టర్ కాసర్ల రవీందర్, ముకుందరావు, రాజశేఖర్, గంగన్న, క్రీడాకారులు పాల్గొన్నారు.

బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని బాల్యమిత్రుని కుటుంబానికి ఆదివారం తోటి మిత్రులు ఆర్థిక సాయం అందజేశారు. 1998-99 పదవత రగతి మిత్రులు లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన గొంగల్ల నర్సింలు ఇటీవల గుండెపోటుతో మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.40 వేలు ఆర్థిక సహాయం అందించారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని అండగా ఉంటామని అన్నారు. ఆయన మృతి తీరనిలోటు అన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్రులు వీరేందర్ ప్రసాద్, నరేందర్ సంతోష్, ప్రవీణ్, సుధాకర్, శ్రీధర్ స్వామి,శ్రావణ్, రాజశేఖర్, బలరామ్ లు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రులు

జాన్కంపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ సుజన్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం తరపున ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి మందులను పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు. గ్రామ ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

కరీంనగర్ అసెంబ్లీ ప్రభారీగా అడ్లూరి శ్రీనివాస్

నవతెలంగాణ-బోధన్



రాబోయే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పార్టీ పటిష్టతకు బిజెపి అధిష్టానం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా అసెంబ్లీ నియోజకవర్గాలకు, జిల్లాలకు ప్రభారీలను నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారి చేసింది. అందులో భాగంగా బోధన్ పట్టణానికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు అడ్లూరి శ్రీనివాస్‌ను కరీంనగర్ అసెంబ్లీ ప్రభారిగా నియమిస్తూ ఆదివారం ప్రకటించింది. ఈ సందర్భంగా అడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కరీంనగర్ అసెంబ్లీ ప్రభారిగా నియమించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

మృతి చెందిన జర్నలిస్టు కుటుంబ సభ్యులకు పరామర్శ



పరామర్శిస్తున్న టీయుడబ్ల్యూజే నాయకులు

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గోనెలాలయ్య గత నెల తొమ్మిదో తేదీన గుండెపోటుతో మృతి చెందారు. కామారెడ్డి టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు రజనీకాంత్, మాజీ అధ్యక్షులు లతీఫ్, లాలయ్య కుటుంబ సభ్యులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. వెంటనే కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు అందజేశారు. జిల్లా అధ్యక్షులు రజనీకాంత్ మాట్లాడుతూ.. ప్రెస్ అకాడమీ నుంచి లక్ష రూపాయలు ఆర్థికసాయం అందజేయనున్నట్లు లాలయ్య భార్యకు నెలకు రూ.3వేలు పెన్షన్, పిల్లల చదువుల కోసం స్కాలర్షిప్ అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. అధైర్య పడవద్దని యూనియన్ సభ్యులు ఎల్లవేళలా అండగా ఉంటామని లాలయ్య కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. వారి వెంట జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా నాయకులు చందు, జాయింట్ సెక్రెటరీ ఈరన్న, మాజీ ఈసీ మెంబర్లు వాగ్మారే గంగాధర్, శ్రీనివాస్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

6 నుండి కెరీర్ కౌన్సెలింగ్ ప్రోగ్రాం

నవతెలంగాణ-కంఠేశ్వర్

బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈనెల 6 -7 తేదీల్లో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాలలో కెరీర్ కౌన్సిలింగ్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు బ్రాంచ్ నిర్వాహకులు శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. 6న ఉదయం 10 నుండి 12 వరకు అన్ని ఫైనల్ ఇయర్ బీఎస్సీ లైఫ్ సైన్స్, ఫిజికల్ సైన్స్ విద్యార్థులకు 7న మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు అన్ని బిఏ, బీకాం కాంబినేషన్ కోర్స్ విద్యార్థులకు కార్పొరేట్ ఇన్స్టిట్యూషనల్ ట్రైనర్ అర్.కృష్ణప్రసాద్ చేత కెరీర్ కౌన్సిలింగ్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రోగ్రాంలో ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, క్రిటికల్ క్రియేటివిటీ థింకింగ్, పాజిటివ్ ఆటిట్యూడ్, లీడర్షిప్, కమ్యూనికేషన్ స్కిల్స్, టైం మేనేజ్మెంట్ మోటివేషన్, తదితర అంశాల్లో నిపుణులతో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు ఇతర వివరాలకు 7702345063 కు సంప్రదించాలని కోరారు.

రోడ్ సేఫ్టీపై వాహనదారులకు అవగాహన

నవతెలంగాణ-ధర్పల్లి



రోడ్డు భద్రత వారోత్సవల్లో భాగంగా ఆదివారం ఎస్ఐ వంశీ క్రిష్ణ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా నంబరు ప్లేటు లేని, వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి, వాహనదారులకు రోడ్ సేఫ్టీ గురించి నియమాలు వివరించారు. నెంబర్ లేని వాహనాలను నడపడం వల్ల దొంగలు వాటిని దొంగతనం చేయడం, ఇతర నేరాలకు పాల్పడే అవకాశము ఉన్నందున, అందరూ నంబరు ప్లేట్ బిగించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

రాష్ట్ర సాఫ్ట్ బాల్ పోటీల్లో జిల్లా జట్టుకు ప్రథమ స్థానం



ప్రథమ స్థానంలో నిలిచిన జిల్లా జట్టు

నవతెలంగాణ-ఆర్మూర్

మెదక్ జిల్లా తూప్రాన్‌లో శని ,ఆదివారం జరిగిన రాష్ట్ర జూనియర్ బాలికల సాఫ్ట్ బాల్ టోర్నమెంట్లో జిల్లా జట్టు సెమీఫైనల్‌లో సిద్దిపేట్ జిల్లా జట్టుపై 2-0 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్ కు చేరింది. ఫైనల్ లో ఆదిలాబాద్ జిల్లా జట్టుపై 07-0 పరుగుల తేడాతో గెలుపొంది టోర్నమెంట్ ఛాంపియన్ గా నిలిచింది. రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ చేతులమీదుగా ట్రోఫీని అందుకున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గంగా మోహన్ ఆదివారం తెలిపారు. పతకాలు అందుకున్న క్రీడాకారులను, జట్టుకు కోచ్ మేనేజర్‌గా వ్యవహరించిన నరేష్, సెంథిల్ సుజాతలను అభినందించారు.

సాహిత్యం మానవత్వానికి దారి దీపం

- మనశ్శాంతి కోవెల నవల ఆవిష్కరణ సభలో ఐఏఎస్ టి చిరంజీవులు

నవతెలంగాణ కంఠేశ్వర్

సాహిత్యం మానవత్వానికి దారి చూపుతోందని మానవత్వం సాహిత్యానికి దోహదకారి అవుతుందని, ఒకదానికి ఒకటి విడదీయరాని అనుబంధాన్ని కలిగి ఉంటాయని తెలంగాణ ప్రభుత్వ పూర్వ కార్యదర్శి చిరంజీవులు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన హరిదారచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ మద్దుకూరి సాయిబాబు రచించిన మనశ్శాంతి కోవెల నవల ఆవిష్కరణ సభలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నవలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిన్నతనంలోనే గొప్ప సమాజ సేవకునిగా మంచి పేరు తెచ్చుకున్న సాయిబాబు తన ప్రవృత్తి అయిన సాహిత్య రంగంలో మానవత్వమే ఇతివృత్తిగా రచనలు సాగించడం అభినందనీయమని అన్నారు. ఆశయం పేరు చెప్పి ఎదిగే వాళ్ళు చాలామంది కనబడతారని, ఆశయం కోసం తన సాహిత్యాన్ని జీవితాన్ని సమర్పణం చేసుకొనే సాయిబాబు నేటి యువతరానికి ఆదర్శమని అన్నారు. మానవత్వం రక్త సంబంధానికి అతీతమని మనశ్శాంతి కోవెల నవల మనకు వివరిస్తుందని



నవలను ఆవిష్కరిస్తున్న అతిథులు, కవులు, రచయితలు

ఆయన తెలిపారు. సభలో " సాహిత్యం - మానవత్వం" అనే అంశంపై కీలక ఉపన్యాసం చేసిన తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాళేశ్వరం శంకర్ మాట్లాడుతూ సాహిత్యంలో రాణించి సమాజంపై చెరగని ముద్ర వేసిన సాహితీవేత్తల గురించి వివరించారు. ఆ కోవలో మన నిజామాబాద్ కవి, రచయిత సాయిబాబు ఉండడం ఎంతో గర్వకారణమని ప్రశంసించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ.. మానవతా దృష్టి హృదయంలో పుడుతుందని అది ఒక వెలుగుగా మారి జీవితాలను పునరుజ్జీవింప చేస్తుందని అన్నారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది గోపాల్ శర్మ మాట్లాడుతూ సమావేశంలో ఎంత అభివృద్ధి జరిగిందో, అంత స్వార్థం పెరిగిందని దానిని అధిగమించడానికి సాయిబాబా లాంటి మానవత సిద్ధాంతంలో పనిచేసే వ్యక్తి ఎంతో అవసరమని అన్నారు. ప్రముఖ కవయిత్రి డాక్టర్ అమృత లత మాట్లాడుతూ చెప్పిన పనిని నిజాయితీగా చేయడంలో సాయిబాబు తనకు బాగా నచ్చాడని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్, నరాల సుధాకర్, డాక్టర్ కాసర్ల నరేశ్ రావు, త్రివేణి,, తిరుమల శ్రీనివాస్ ఆర్య, కంకణాల రాజేశ్వర్, దారం గంగాధర్, సుషీల శర్మ, లక్ష్మి, తొగర్ల సురేష్, వరలక్ష్మి మండల సుధా, హరిప్రియ, కవులు, రచయితలు, పలువురు సంఘ సేవకులు కళాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మద్దుకూరి సాయిబాబు ఇందూరు యువత స్వచ్ఛంద సంస్థ ద్వారా చేస్తున్న కార్యక్రమాల ఏవి ప్రదర్శించారు. కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి. అనంతరం మద్దుకూరి సాయిబాబును సన్మానించారు.

పిల్లలకు చదువుతో పాటు సంస్కారం నేర్పాలి



నవతెలంగాణ ఆర్మూర్

పిల్లలకు చిన్ననాటి నుంచే చదువుతోపాటు సంస్కారం నేర్పాలని సీనియర్ పిరమిడ్ ,మాస్టర్ ధాన్యం ఉస్మానియా వ్యవస్థాపకులు శ్రీ రాము అన్నారు.. సిద్దులగుట్ట శ్రీ నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రం నంద ఆదివారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ పిరమిడ్ ధ్యాన మందిరాలు గొప్ప శక్తి క్షేత్రాలని సిద్దుల గుట్టపై ఉన్న ఈ పిరమిడ్‌లో ధ్యానం చేసి జ్ఞానం పొందాలని అన్నారు. ప్రతి ఒక్క మాస్టారు ప్రతిరోజు మూడు గంటల ధ్యానం చేయాలని, పుస్తకాలు చదవాలని తెలిపారు. శ్వాస మీద ధ్యాస పెట్టి ధ్యానం చేస్తే అనేక ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. మరొక జ్ఞాన దాత సాయి కుమార్‌రెడ్డి గారు పత్రీజీతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో పిఎస్ఎస్ఎమ్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నల్లగంగారెడ్డి, ఆర్డీవో బావయ్య, కూనింటి శేఖర్ రెడ్డి, సీనియర్ పిరమిడ్ మాస్టర్ బొడ్డు దయానంద్, అమరవాజి శ్రీనివాస్, పెంబర్తి నారాయణ, రాజారామ్, బొబిడి గంగా మోహన్, నాగంపేట శ్రీనివాస్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

స్నేహ సొసైటీ సేవలు సమాజానికి ప్రయోజనకరంగా ఉన్నాయి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలో మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక సాధారణ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్నేహ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ మహిపాల్ హాజరై ప్రసంగించారు. స్నేహ సొసైటీ నిర్వహిస్తున్న కార్యక్రమాలు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాయని తెలిపారు. దానికి ప్రధాన కారణం స్నేహ సొసైటీ సిబ్బంది అంకితభావంతో పనిచేయడం అని తెలిపారు. ప్రధానంగా దివ్యాంగుల సంక్షేమం, హెచ్ఐవి నివారణ హింస గురైన మహిళల సంక్షేమం లాంటి అంశాలలో స్నేహ సొసైటీ అందిస్తున్న సేవలు సమాజానికి చాలా ప్రయోజనకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్థికంగా అందరం సహాయం అందించాలని అన్నారు. స్నేహ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీకి కొత్తగా వచ్చిన సభ్యులకు అభినందనలు తెలిపారు. దీర్ఘకాలికంగా కోశాధికారిగా పనిచేసి తీవ్ర అస్వస్థతకు గురైన గంగాధర్‌కు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. రాబోయే ఏప్రిల్‌లో స్నేహ సొసైటీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం స్నేహ సొసైటీ 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్దయ్య ఇటీవల డాక్టరేట్ పొందిన సందర్భంగా ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ సవితరాణి, సంయుక్త కార్యదర్శి సేర్ల దయానంద్, కోశాధికారి శివ ప్రసన్న, కార్యవర్గ సభ్యులు తాటి వీరేశం, సుధాకర్, రమణారెడ్డి , మాజీ కార్యవర్గ సభ్యులు సోమేశ్వర్లు ,ప్రిన్సిపాల్ యస్.జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఉమ, మానసిక పాఠశాల, అంధుల పాఠశాల, స్నేహ టిఐ మంచిర్యాల, దివ్యాంగుల పాఠశాల సిబ్బంది సఖి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



సిద్ధయ్యను సన్మానిస్తున్న పలువురు

చేపల వేటకు వెళ్లి ఒకరి మృతి

నవతెలంగాణ- నవీపేట్

పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ శివారు పెద్దవాగులో మెట్ పల్లి చిన్న బాబన్న(48) ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఎస్సై యాదగిరి గౌడ్ ఆదివారం వివరాల ప్రకారం.. పాల్దా గ్రామానికి చెందిన చిన్న బాబన్న ఆదివారం ఉదయం చేపల వేటకు పెద్ద చెరువుకు వెళ్లాడు. చెరువులోని నాచు తట్టుకొని ప్రమాదవశాత్తు మృతి చెందాడు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి ఒక కుమార్తె ఉంది.

వైద్య శిబిరానికి విశేష స్పందన

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

వేల్పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆర్మూర్ ఆశ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. యువకులు, వృద్ధ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆశ హాస్పిటల్ వైద్యులు శేఖర్ రెడ్డి ,బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో స్వచ్ఛ కాలనీ కార్యక్రమం

నవతెలంగాణ-ఆర్మూర్

జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛ కాలనీ సమైక్య కాలనీ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. కాలనీ అభివృద్ధి అధ్వర్యంలో ప్రతివారం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా 32వ వారం రోడ్డు నెంబర్ 8లో ఉన్న పట్టణ ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలను, చెత్తా చెదారాన్ని తొలగించారు. కాలనీ అధ్యక్షుడు గోసికొండ అశోక్ మాట్లాడుతూ కాలనీలో మూడు ప్రకృతి వనాలు ఉన్నాయని, వాటిని శుభ్రం చేస్తున్నామని తెలిపారు. ప్రకృతి వనంలో ఉన్న చెట్లకు, మొక్కలకు నీళ్ళు పోయడానికి సిబ్బందిని నియమించాలని పురపాలక అధికారులను కోరామని అన్నారు. కాలనీ అధ్యక్షులు గోసికొండ అశోక్, ప్రధాన కార్యదర్శి బి.కమలాకర్, ఉపాధ్యక్షులు కొక్కెర భూమన్న, సుంకె శ్రీనివాస్, కార్యదర్శులు కొంతం రాజు, రాజ్ కుమార్, ఎల్.సాయన్న, సదమస్తుల గణపతి, రాజన్న, ఏల్ టీ కుమార్, ఎర్ర భూమయ్య, ఎస్సారెస్పీ డీఈ గణేశ్ పాల్గొన్నారు.

పంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని గుడి తండా సీతాయిపేట్ పంచాయతీ పాలకవర్గానికి ఆదివారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. తండాకు మొట్ట మొదటి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఎన్నికైన 5 సంవత్సరాల కాలం తమ తండా అభివృద్ధికి కృషి చేసినదుకు తండా వసూలు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారికి పూల మాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సర్పంచ్ సభావత్ లింబియా నాయక్ మాట్లాడుతూ.. తండా వాసుల సహకారంతోనే తమ వంతు అభివృద్ధి చేయడం జరిగిందని, సహకరించిన గ్రామస్థులకు, పాలక వర్గానికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో తండా అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సభావత్ లింబ్య, ఉప సర్పంచ్, ధరావత్ ఎంజ్య నాయక్, పాలకవర్గం, కార్యదర్శి బాలకృష్ణ పెద్ది.తండా పెద్దలు, తండా ప్రజలు పాల్గొన్నారు.



పాలకవర్గానికి సన్మానించిన గ్రామస్తులు

గ్రామీణ భారత్ బంద్ పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నిజామాబాద్ (ఐఎఫ్టియు) జిల్లా ప్రధాన కార్యదర్శి జే.పీ.గంగాధర్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ పోస్టర్లను డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాజ్‌పల్లి గ్రామంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికులకు కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్లను, ఎన్ఐపి చట్టం, విద్యుత్ సవరణ బిల్లులను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేసి ఉద్యోగ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని అన్నారు. కాల పరిమితి ముగిసిన అన్ని షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ల కనీస వేతనాల జీవోలను వెంటనే సవరించాలని, 2021లో విడుదల చేసిన ఐదు కనీస వేతనాల జీవోలను వెంటనే గెజిట్ చేసి అమలు చేయాలని, కనీస పెన్షన్ రూపాయలు పదివేలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. అన్ని రకాల ఆహార వస్తువులపై జిఎస్టిని తొలగించాలన్నారు. ఈ డిమాండ్స్ నెరవేర్చాలని ఒక్క రోజు దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బందలో ప్రతి ఒక్క ప్రతి ఒక్కరంగంలో పనిచేస్తున్న కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి సుప్రియ, కార్మికులు ప్రమీల, సావిత్రి, అరుణ, రాంబాయి, వీరలక్ష్మి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నిజామాబాద్ అర్బన్ కమిటీ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న అర్బన్ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో అన్న ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ ని కాపాడుకోవాలని నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పార్టీ ఆఫీస్ లో టీడీపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎండీ రఫీఖ్ ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రేంజర్ల సురేష్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాట్లాడుతూ పట్టణ కమిటీ డివిజన్లలో పార్టీ బలపడే కార్యక్రమాలు చెయ్యాలని, సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో కార్పొరేటర్లను గెలిపించుకునే విధంగా సమిష్టిగా కృషి చేయాలని టిడిపి పట్టణ కన్వీనర్ అంబిక సత్యనారాయణ, కో కన్వీనర్లు కల్లెడ గంగాధర్, కొయ్యడ నర్సింలు గౌడ్, ముదిరాజ్ శంకర్, మల్లారెడ్డి అన్నారు. అనంతరం పట్టణ కమిటీ కన్వీనర్లు, కో కన్వీనర్లకు సన్మానించారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు రెంజర్ల సురేష్, ఎండీ రఫీక్ ఖాన్, మల్లారెడ్డి, కన్వీనర్లు కోయేడి నర్సింలు గౌడ్, కల్లేద గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

పట్టణ కమిటీ ఇన్చార్జిగా ఎండీ రఫీఖ్ ఖాన్ ఎన్నిక

పట్టణ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎండీ రఫీఖ్ ఖాన్ నీ పట్టణ పార్టీ ఇంచార్జిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

షబ్బీర్ అలీకి శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

బి.అర్.అంబేడ్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా బాధ్యతలు స్వీరించిన మాజీ మంత్రి షబ్బీర్ అలీని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



బొకేను అందజేస్తున్న మధుయాష్కి

మామిడిపల్లి శివారులో రోడ్డు ప్రమాదం

- ఒకరు మృతి



ఘటనా స్థలంలో బాలుడి మృతదేహం

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి శివారు అయ్యప్ప గుడి యానం గుట్ట వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్ర గాయాల పాలయ్యారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జక్రాన్‌పల్లి నుంచి ఆర్మూర్ వైపు బైక్‌పై వస్తున్న ఇద్దరు యువకులను వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో తొర్లికొండ గ్రామానికి చెందిన మహివర్ధ(17) అక్కడికక్కడే మృతిచెందారు. మరో యువకునికి తీవ్ర గాయాలయ్యాయని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. లారీ డ్రైవర్ అతివేగం, అజాగ్రత్త వల్ల ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

8 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని వినాయక్ నగర్‌లోగల మధు వాటర్ ప్లాంట్‌లో ఆదివారం పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే. గోపి తెలిపారు.వారి వద్ద నుండి 16,930 రూపాయలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఎవరైనా పేకాట ఆడిన వారిని పట్టుకొని చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

ఏర్గట్ల తాజా మాజీ సర్పంచ్ భర్త అనారోగ్యంతో మృతి



నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ గుల్లే లావణ్య భర్త గుల్లే గంగాధర్ అనారోగ్యంతో ఆదివారం బొంబాయిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. గుల్లే గంగాధర్ గ్రామానికి వార్డు మెంబర్‌గా మరోపక్క ముంబైలోని తెలుగు వారికి అధ్యక్షుడిగా విశేషమైన సేవలందించారు. ఆయన మరణ వార్తతో ఏర్గట్ల గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. గతంలో బీఆర్ఎస్ పార్టీకి ముఖ్య నాయకుడిగా సేవలందించడంతో తోటి నాయకులు ఒక మంచి సహచరుడిని కోల్పోయినట్లు తెలిపారు. అంత్యక్రియలు సోమవారం ఏర్గట్ల గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది.



ఎన్నికైన నూతన కార్యవర్గం

జక్రాన్‌పల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జక్రాన్ పల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తలారి అశోక్ (సాక్షి), గౌరవ అధ్యక్షులుగా బింగి శ్రీనివాస్ (ఈనాడు), ఉపాధ్యక్షులుగా చిట్యాల గంగాధర్ (ఆంధ్రజ్యోతి), ప్రధాన కార్యదర్శిగా బుయ్య గంగాధర్ (మన తెలంగాణ), కోశాధికారిగా నట్ట తిరుపతి (దిశ), సహాయ కార్యదర్శిగా దొడ భాజన్న (నవ తెలంగాణ), లీగల్ అడ్వైజర్‌గా డికొండ కిరణ్ (ఆంధ్రప్రభ), అడ్వైజర్‌గా సుంకరి సాగర్ (కె-6), % సంయుక్త కార్యదర్శులుగా సాంబార్ నవీన్(ఎన్‌సీఎన్), రొడ్డ రమేష్(నమస్తే ఇందూర్), మారుపాక రమేష్(నమస్తే తెలంగాణ)ను ఎన్నుకున్నారు.

అవిశ్వాసంలో నెగ్గిన మున్సిపల్ చైర్ పర్సన్

నవతెలంగాణఆర్మూర్



పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ పై సొంత పార్టీ బిఆర్ఎస్ కౌన్సిలర్లు తిరుగుబాటు బావుటా ఎగురవేసిన అవిశ్వాస తీర్మానంలో నెగ్గ డంతో వినీత వర్గీయులు ఆదివారం సంబరాలు చేసుకున్నారు. ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ దాన కిషోర్ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేయడం సరిగ్గా నెలరోజుల నాటకీయ పరిణామాలకు తెర పడింది. చైర్‌పర్సన్ పండిత్ వినితనే కొనసాగుతుందని ఉత్తర్వులు రావడంతో ఒక సంవత్సరం పదవి కోసం ఎదురుచూసిన ఆశావాహులు అవక్కయ్యారు.

ధర్మమే గెలిచింది..

ఎవరు ఎన్ని కుట్రలు చేసిన చివరకు ధర్మమే గెలిచింది . కష్టకాలంలో సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు.

పండిత్ వినీత పవన్, మున్సిపల్ చైర్ పర్సన్ -ఆర్మూర్



దినేష్ కులచారికి ఘన సన్మానం

బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేశ్‌కు సన్మానం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో

బిజెపి నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన దినేష్ కులచారిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కన్వీనర్ పోతంకర్ లక్ష్మీ నారాయణ, సంఘం జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దినేశ్ మాట్లాడుతూ.... కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు ఉంటుందని, దీనికి తానే నిదర్శనమని పేర్కొన్నారు. ఉన్నత స్థానాలకు చేరుకునేలా, బీసీ నాయకులు పని చేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీసీ జెఏసి అధ్యక్షులు బొబ్బిలి నర్సయ్య, సంఘం ఉపాధ్యక్షులు రామడుగు బాల కిషన్, రాష్ట్ర కార్యదర్శి సుజిత్ సింగ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి లావణ్య, నగర అధ్యక్షులు రతన్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్ రావు, శ్యాం, నాయకులు పాల్గొన్నారు.